# ఆత్మారామం

## జ్ఞాన వాసిష్ఠ సుధ

సంకలనం

భాషా ప్రవీణ

శ్రీ మూల్పూరి రామస్వామిగారు

ఘంటసాలపాలెం

1975



సంస్కృతవిద్యాప్రదాత

'కళాప్రపూర్ణ', 'మహామహోపాధ్యాయ'

**శ్రీమాన్ యస్.టి.జి. వరదాచార్యులు గారు**

# ఆత్మారామం

(జ్ఞానవాసిష్ఠసుధ)

*సంకలనం:*

భాషాప్రవీణ

**శ్రీ మూల్పూరి రామస్వామిగారు**

ఘంటసాలపాలెం

1975

సమర్పణ

**ఎం.వి.ఆర్. ప్రసాద్**

**ఎం.వి. కృష్ణయ్య**

హైదరాబాదు

2011

**ఆత్మారామం**

(జ్ఞానవాసిష్ఠసుధ)

*సంకలనం:*

**శ్రీ మూల్పూరి రామస్వామిగారు**

భాషాప్రవీణ

ప్రతులకు:

**ఎం.వి.ఆర్.ప్రసాద్**

ప్లాట్ నం. 116, ఫ్లాట్ నం. 102,

యునైటెడ్ ఎలైట్, టెన్నిస్ కోర్టు వద్ద,

ఫేజ్-1, కావూరి హిల్సు, హైదరాబాదు-33.

సెల్: 98480 39108

**వెల: రూ. 50/-**

ప్రథమ ముద్రణ - 2011

ముద్రణ:

**రైన్‌బో ప్రింట్ ప్యాక్,**

అమీర్‌పేట్,

హైదరాబాదు-16.

**సమర్పణ :**

మూల్పూరి వెంకయ్య, రత్తమ్మగార్లకు
ప్రేమతో, భక్తితో

**ప్రియార్థాదివియోగేన జాతఖేదస్య దేహినః,**
**శాస్త్రం వినా కిమత్ర స్యాదంతస్సంతాపశాంతిదమ్.**

తన కిష్టమైనవారిని, ధనాదులను కోల్పోయి, దుఃఖితుడైనవానికి మనశ్శాంతి నిచ్చునది యీ శాస్త్రము కంటే వే రేముండును?

**బహూనాత్ర కిముక్తేన**
**సంక్షేపాదిద ముచ్యతే,**
**సంకల్పనం పరో బంధః**
**తదభావో విముక్తతా.**

అధికముగా చెప్పనేల? సంక్షేపముగ దీనిని చెప్పుచున్నాను -

సంకల్పమే మనస్సునకు గొప్ప బంధము.

ఆ సంకల్పము లేకుండుటే ముక్తి.

Always be occupied with the practice of dying.

***-Socrates***

ఎల్లప్పుడు మరణించుటను అభ్యసించుటలో నిమగ్నుడవు కమ్ము.

-సోక్రటీస్

# ముందుమాట

కీ.శే. మూల్పూరి రామస్వామి గారు మా తండ్రిగారు. ఆయన ఘంటశాలపాలెం, ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా వాస్తవ్యులు. వారు మూల్పూరి వెంకయ్య, రత్తమ్మగార్ల తృతీయసంతానము. ఏకైక పుత్రుడు. వ్యవసాయ కుటుంబము. వారు జన్మించిన తేది 9.4.1921. వారు 16.11.75న పరమపదించారు.

వారు మచిలీపట్నం సమీపంలోని చిట్టిగూడూరులో శ్రీనారసింహ సంస్కృత కళాశాలలో చదివారు. ఉభయభాషాప్రవీణ పట్టం పొందారు.

తెలుగు ఉపాధ్యాయునిగా ఘంటశాల జిల్లా బోర్డు హైస్కూలు, తదితర స్కూళ్లలో పది సంవత్సరాలు పనిచేశారు. తదుపరి కర్షకవృత్తిలో ఉండేవారు.

స్నేహశీలత, ఉదారత, సహజప్రేమ, భూతదయ ఆయన నైసర్గికగుణాలు. స్నేహితులతో నవ్వుతూ, నవ్విస్తూ ఉండేవారు. సంభాషణలో హాస్యము, చమత్కారము తళుక్కుమనేవి. పద్యం శ్రావ్యంగా అర్థయుతంగా పాడేవారు. ఆయన ఉన్నచోట నిస్సారత ఉండటానికి వీలులేదు.

ఆయన తన పరిమితజీవితంలోనే గృహచ్ఛిద్రాలు, గ్రామరాజకీయాలు, రైతుబాధలు, అనారోగ్యము, అప్పులు ఇలాంటివి చాలా చూశారు.

ఆయన వ్యావసాయిక, సాంసారిక విషయాలలో నిమగ్నులై యున్నప్పటికీ, ఆయనలో ఏదో ప్రత్యేకత ఉండేది. ఆయనలో ఒక రసహృదయం ఉండేది. ఒక కవితాదృష్టి ఉండేది. విశేషించి ఒక ఆధ్యాత్మికత ఉండేది.

ఆయన తమ అమ్మమ్మగారు వేమూరి యశోదమ్మగారు పోయినప్పుడు వ్రాసిన కవిత ఈ పుస్తకంలో చివరన చూడగలరు. అది ఆయన కవిత్వానికి మచ్చుతునక.

రామస్వామిగారి  కవితతోపాటు ఆయన మేనమామగారు కీ.శే. వేమూరి వెంకయ్యగారు అదే సందర్భంలో వ్రాసిన కవితకూడా ప్రచురిస్తున్నాము. వెంకయ్యగారు ఏ స్కూల్లోనూ చదవలేదు. ఈ కవితలు చదివినవారికి, ఆ రోజులలో ఆ కుగ్రామంలో

అంత సాహితీవేత్తలు, పండితులు, వేదాంతులు ఉండేవారా అని ఆశ్చర్యం కలుగక మానదు.

ఆంగ్లకవి థామస్ గ్రే (Thomus Grey) వ్రాసిన ప్రసిద్ధకవిత ఈ సందర్భంలో గుర్తుకు రాక తప్పదు.

*"Full many a gem of purest ray serene
The dark unfathomed caves of ocean bear;
Full many a flower is born to blush unseen
And waste its sweetness on the desert air".

మా తండ్రిగారికి ఆధ్యాత్మికత ఎక్కువగా ఉండేది. అయితే, పూజలు పురస్కారాలు చేసేవారు కాదు. భగవద్గీత చదువుకొనేవారు. గీతా ప్రెస్సు వారి 'కల్యాణ్' పత్రిక చదువుకొనేవారు. వేసవిలో ఓ టేబుల్ ఫేన్ పెట్టుకొని, ఆయన 'కల్యాణ్ పత్రిక' చదువుకోవడం మాకు మరువరాని దృశ్యం.

ఈ మధ్య మా తండ్రిగారు స్వహస్తాలతో ముత్యాలవంటి అక్షరాలతో వ్రాసుకున్న ఒక చిన్ని నోట్‌బుక్ దొరికింది. దానిలో కొంత తెలుగు వచనం ఉంది. కొన్ని సంస్కృతశ్లోకా లున్నాయి. వచనం మాకు కాస్త అర్థమయింది. శ్లోకాలు మాకు అంతు చిక్కలేదు. కాని ఆ చిన్ని పొత్తంలో ఏదో విలువ ఉందనే భావన కలిగింది.

ఆ పుస్తకహృదయం తెరవటానికి సంస్కృతపరిజ్ఞానం కావాలి. అది మా వద్దనే కాదు; పరిసరాలలోనే లేదు. అలా ఉండగా - మా అదృష్టవశాత్తు శ్రీ శేషాచార్యులుగారు మాకు లభించారు. వారి శ్రమ ఫలితమే సంస్కృత శ్లోకాలకు తెలుగు వివరణ కలిగిన ఈ పుస్తక రూపము.

ఈ పుస్తకంలోని విషయాలు రామస్వామిగారు తమకోసమై వ్రాసుకున్నవి. ప్రచురణార్థం కాదు.

---

*****నిర్మలకాంతులు వెదజల్లే రత్నాలు మనుజులు చొచ్చని సముద్రపు చీకటిగుహల్లో చాలా ఉంటాయి. ఎన్నో పుష్పాలు కనిపించకుండా తమ సిగ్గులను, సువాసనలను ఎడారిగాలిలో వ్యర్థపరచుకోటానికే జన్మిస్తాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=559](http://kinige.com/kbook.php?id=559)**